క్లుప్తంగా

ఏఎస్ రావు టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థి ప్రతిభ



అవినాష్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

నల్లగొండ : పట్టణంలోని ఎస్పీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థి జంగాల అవినాష్ డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల చైర్మన్ బైరెడ్డి హిమవంతరెడ్డి, కరస్పాండెంట్ నన్నూరి రామ్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి అవినాష్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కొరివి వరప్రసాద్, ప్రిన్సిపాల్ తాడోజు శ్రీనివాసులు, ఐఐటీ పర్యవేక్షకుడు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామానికి చెందిన పోల్‌దాస నరేష్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి క్రిష్ణగౌడ్, పడాల రమేష్, గందసిరి హరి, నాగరాజు, పెండల వినయ్, తదితరులు ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మహేందర్‌రెడ్డి, పాస్టర్లు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని బృందావన్ కాలనీలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నానో ఎలీషా, నానో రేచల్, పాస్టర్ సామ్యూల్, పవన్‌కుమార్, ఆశయ్య, కోట వెంకటరత్నం, డానియల్, ఆనంద్ పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండల కేంద్రంలోని చిరు వ్యాపారులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, చార్టెడ్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, కోశాధికారి వడ్లకొండ భిక్షంగౌడ్, ప్రతినిధులు దామర్ల శ్రీనివాస్, దునక వెంకన్న పాల్గొన్నారు.

చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ ఉషోదయ చేనేత హస్తకళా ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హస్తకళా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను వారు పరిశీలించారు. శ్రీఉషోదయ చేనేత హస్తకళా అధ్యక్షుడు శనిగరం కిషోర్ మాట్లాడుతూ.. జనవరి 12వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెల్లా సత్యనారాయణ, మల్లేష్, ఏ.ప్రభావతి, టి.వెంకటేశ్వరరావు, ఎం.మోహన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



బహుమతులు అందజేస్తున్న నరేష్, వెంకటేశం

కనగల్ : క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ నరేష్, శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేశం అన్నారు. శనివారం మండల పరిధిలోని జి యడవల్లి ఉన్నత పాఠశాలలో క్లస్టర్ లెవెల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈక్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ అడ్డా..



ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి. మన పూర్వీకులు తీసుకున్న ఆహారం వైపు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం ప్రతీ పంటలోనూ రసాయనాల వాడకం ఎక్కువైంది. వాటి వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో ఆర్గానిక్ పద్ధతిలో పండించిన పంటల ఆహారం తీసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. ప్రజల అలవాట్లకు అనుగుణంగా ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసి పండించిన వంటకాలను తయారు చేసి అందించే స్టాల్స్ కూడా వెలుస్తున్నాయి. ఇలా నల్లగొండలోని ఎన్జీ కళాశాల ఆర్గానిక్ అడ్డాగా మారింది.

- రామగిరి(నల్లగొండ)

నల్లగొండ ఎన్జీ కళాశాల గేటు వద్ద వెలిసిన ఫుడ్, జ్యూస్, టీ స్టాల్స్

- పోషక విలువలు కలిగిన ఆహారం విక్రయం
- ఆసక్తి చూపుతున్న వాకర్స్, ఆరోగ్య ప్రియులు



జ్యూస్ చేస్తున్న స్టాల్ నిర్వాహకుడు



ఎన్జీ కళాశాల వద్ద ఏర్పాటైన పలు రకాల ఫుడ్, జ్యూస్, టీ స్టాల్స్

సండే స్పెషల్

మారుతున్న ఆహారపు అలవాట్లతో కొత్తకొత్త రోగాలు వస్తున్నాయి. రసాయన ఎరువులతో పండించిన ఆహార పదార్థాలు తిని చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. అందుకనే సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో చైతన్యం పెరిగింది. కొంచెం ఖర్చు ఎక్కువైనా ప్రకృతి విధానంలో పండించిన పంటల కోసం నేటితరం వెతుకుతోంది. దీన్ని అనుకూలంగా మల్చుకుని కొందరు ప్రకృతిలో సహజ పద్ధతిలో పంటలు సాగు చేసిన ఆహార పదార్థాలపై శ్రద్ధ పెట్టారు. పోషకాలతో పాటు ఆరోగ్య విలువలు ఎక్కువగా ఉన్న పదార్థాలను సేకరించి తినేందుకు వీలుగా వివిధ రకాలుగా వండిన పదార్థాలతో స్టాల్స్ పెట్టారు. ఆరోగ్య విలువలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ అలాంటి పదార్థాలతో తయారు చేసిన వంటకాలు, టీ, జ్యూస్, సంకటి, జావా లాంటివి స్టాల్స్‌లో విక్రయిస్తున్నారు.



పూర్వపు ఆహారంలో పోషకాలు ఎక్కువ



నాలుగైదు తరాల ముందు వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగం లేదు. పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే పంటలు సాగయ్యేవి. అప్పటితరం ప్రజల ఆరోగ్యం కూడా ప్రశాంతంగా ఉండేది. ఇటీవలి కాలంలో పంటలకు రసాయన ఎరువుల వాడకం ఎక్కువైంది. ఆ పంటలను తిని ప్రజలు అనారోగ్యం పాలై చికిత్స కోసం రూ.లక్షలు వెచ్చిస్తున్నారు.

- బాల సైదానాయక్

ఆరోగ్యానికి మేలు చేసే జూస్ తాగుతాను



రసాయనాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ప్రజలు క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాల బారిన పడి రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. పూర్వకాలంలో ఎలాంటి రసాయనాలు లేకుండా పండించిన పంటలు తిన్న వారికి ఎలాంటి రోగాలు దరి చేరలేదు. ప్రశాంతంగా జీవించారు. నేను గుమ్మడి కాయతో పాటు ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల జ్యూస్‌లు తాగుతాను.

- ఆనంద్

సేంద్రియ ఆహారంపై ఆసక్తి..

నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానానికి రోజూ ఉదయం వేళ వాకింగ్, వ్యాయామం చేసేందుకు క్రీడలు ఆడేందుకు రోజూ వందల మంది వస్తారు. ఇక్కడికి వచ్చే వారు ఆరోగ్యంపై శ్రద్ధ కలిగిన వారు కావడంతో ఆర్గానిక్ ఆహారాలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన పోషక విలువలు కలిగిన పదార్థాలతో తయారు చేసిన వివిధ రకాల ఫుడ్స్, జ్యూస్, టీ దుకాణాలను కళాశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వాటి అమ్మకాల ద్వారా నిర్వాహకులు మంచి లాభాలను గడిస్తున్నారు.





ఆర్గానిక్ టీ తాగుతున్న మార్నింగ్ వాకర్స్, చిరుధాన్యపు ఆహారం, రాగి జావ కొనుగోలు చేస్తున్న మహిళ

లోక్ అదాలత్‌తో సమస్యలు పరిష్కారం



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మంజుల

నకిరేకల్ : లోక్ అదాలత్‌లో సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవత్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో వారు పాల్గొని మాట్లాడారు. రాజీమార్గంతో సమస్యలు పరిష్కరించుకుంటే కక్షిదారులు ఇరువైపులా గెలిచినట్లవుతుందన్నారు. లోక్‌అదాలత్‌లో 980కేసులకుగాను 115క్రిమినల్ కేసులు, 10సివిల్ కేసులు, బ్యాంకు ప్రిలిటిగేషన్ కేసులు 7చొప్పున రాజీపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంభయ్య, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం



బూత్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి, బండారు ప్రసాద్

నల్లగొండ టూటౌన్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 37వ వార్డులో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్‌కు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.5లక్షల విద్యానిధి కార్డు ఇస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందన్నారు. సమావేశంలో పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, 37వ వార్డు కౌన్సిలర్ బొజ్జ మల్లిక నాగరాజు, గుర్రం ధనలక్ష్మీవెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ మిర్యాల వెంకటేశం, నీరజ, కూతురు విజయ, దోనాల నాగార్జున, సింగం రామలింగం, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌రావు

నల్లగొండ టౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీశైలం, అధ్యక్షుడు బి.మోహన్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన మండల శాఖ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పీఆర్సీ అమలు, ఇతర అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం 30మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, జి.సుధాకర్, శేషారెడ్డి రంగయ్య, రామలింగం, ముత్యాల కృష్ణయ్య, ఎం.కేశవాచారి, రమేష్, రవి, ప్రసాద్‌రావు, చక్రపాణి, వెంగల్‌రావు, బాలరాజు, భిక్షం, మహమ్మద్ హుస్సేన్, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆజాం అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండల పూజ



ఎమ్మెల్యే వీరేశంను సన్మానిస్తున్న మాలధారులు

నకిరేకల్ : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో 33వ మండల పూజ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కేరళ తాంత్రి బ్రహ్మశ్రీ కుసుమ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, కొడియట్టం పూజ, ధ్వజారోహన, మూల విరాట్‌కు అభిషేకాలు వంటి పూజలు చేశారు. ఈ పూజలో ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. అదే విధంగా అల్పాహారాన్నిమాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్ చేశారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు బ్రహ్మదేవర రాంమోహన్, నారి బక్కులు, పన్నాల రాఘవరెడ్డి, ఆలయ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, గర్రె మురళీమోహన్, రావిరాల మల్లయ్య, కనుకుంట్ల సంజీవరెడ్డి, వీరవెల్లి రఘునాథ్, ఆరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నూతన బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : దశలవారీగా ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు నూతనంగా ఏర్పాటు చేసినా ఆరు ఆర్టీసీ బస్సు సర్వీసులను శనివారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించకపోవడంతో నిరుపేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నియోజకవర్గంలోని వివిధ రూట్లల్లో నూతన సర్వీసులు నడపాలని కోరడంతో వెంటనే స్పందించి 6బస్సులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వీరమళ్ల భానుమతి, కరంటోతు బుజ్జి, చేపూరి యాదయ్య, రవీందర్‌రావు, పాల్వాయి జితేందర్‌రెడ్డి, పూల వెంకటయ్య, భీమనపల్లి సైదులు, జంగారెడ్డి, రఘుపతిరెడ్డి, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం



క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ నల్లగొండ, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌ల సౌజన్యంతో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని నర్రా గోపాల్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో రొమ్ము క్యాన్సర్‌కు మెమోగ్రఫీ, గర్భాశయానికి ఆల్ట్రాసౌండ్ స్కానింగ్, గర్భాశయ ముఖ ద్వారానికి పాప్స్మియర్, నోటి క్యాన్సర్‌కు బయాప్సీ పరీక్షలు ఉచితంగా చేశారు. శిబిరంలో 150మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో గోలి అమరేందర్‌రెడ్డి, రఘుపతి నేతి, డాక్టర్ హరనాథ్, డాక్టర్ వసంతకుమారి, నిమ్మల పిచ్చయ్య, మందడి శంకర్‌రెడ్డి గట్టుపల్లి అశోక్‌రెడ్డి, రేపాల మదన్‌మోహన్, ఎర్రమాద అశోక్, వీరవెల్లి సత్యనారాయణ, చందా రాజశేఖర్, ఆనందపు ఆదినారాయణ, సైదులు, రవీందర్, చంద్రశేఖర్, చండీకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో బీసీగణన లేకపోవడం దారుణం



సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

- బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్



అభివాదం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీగణన లేకపోవడం దారుణమని బీసీల రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. శనివారం పట్టణంలో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం బీసీ కులగనన చేపట్టడంతో పాటు డెడికేషన్ కమిషన్‌తో విచారణ జరిపిందన్నారు. త్వరలోనే బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు జరుగుతుందన్నా రు. మహిళా బిల్లులో బీ సీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం దారుణమన్నారు. బీసీలను రాజ్యాధికా రం వైపు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసమే రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, పున్న పవన్‌కుమార్, తండు సైదులుగౌడ్, పెండెం ధనుంజయ, పున్న సత్యం, మండలి లింగయ్యయాదవ్, గడగోజు విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : గురుకుల పాఠశాలలో నూతన మెనూ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ

నకిరేకల్ : నేటి పిల్లలను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డైట్ మెనూను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసింది కానీ వాటిలో తగిన సౌకర్యాలు కల్పించడం మరిచిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను గత ప్రభుత్వం పెంచలేదన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ప్రతి నియోజకవర్గంలో 30ఎకరాల్లో రూ.250కోట్లు ఖర్చు చేసి అన్ని గురుకులాలకు ఒకే చోట నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల విద్యాధికారి మేకల నాగయ్య, వైస్ ప్రిన్సిపల్ సుకన్య, సీనియర్ అధ్యాపకులు కందుకూరి సోమయ్య, కౌన్సిలర్లు గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీవెంకన్న, భిక్షంరెడ్డి, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో మెనూ ప్రారంభం

పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో నూతన మెనూను మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీవెంకన్న, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సంక్షేమానికి కృషి

కేతేపల్లి : గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మూసీ బాలుర గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీల షీట్‌ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలోని స్టోర్‌రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, కేతేపల్లి ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంఈఓ ఎ.రాజేంద్రప్రసాద్, ఎంపీఓ నాగలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపల్ ధనమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బొజ్జ సుందర్, ఎడ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లల్లో డైట్ మెనూ ప్రారంభం

తిప్పర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో విద్యార్థులకు డైట్ మెనూ కార్యక్రమాన్ని అధికారులు శనివారం ప్రారంభించారు. ఎస్సీ బాలికల, ఎస్సీ బాలుర వసతిగృహాల్లో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, బీసీ బాలుర వసతిగృహంలో తహసీల్దార్ స్వప్న పాల్గొని డైట్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ జానయ్య, వార్డెన్లు వెంకటనర్సమ్మ, యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను సందర్శించిన ప్రజాప్రతినిధులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా శనివారం పట్టణంలోని శాంతినగర్ సాంఘిక సంక్షేమ వసతిగృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి స్థానిక కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి భోజనం చేశారు. అంతకు ముందు భోజనం నాణ్యతను పరిశీలించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మర్రిగూడ : ప్రభుత్వ హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను ఆయన ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వార్డెన్‌లు విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి నాణ్యమైన భోజనం అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చిన మునయ్య, వార్డెన్ రమేష్, శ్రీనివాస్, లింగయ్య, సిరిపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

కట్టంగూర్ : విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల సందర్భంగా ప్రవేశపెట్టిన నూతన మెనూ ఆయన ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా కేజీబీవీ పాఠశాలలో ఎంఈఓ అంబటి అంజయ్య మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయిటిపాముల గ్రామ కార్యదర్శి అనిల్‌కుమార్, హెచ్‌ఎం అంబటి శంకర్‌కుమార్, ఎస్‌ఓ నీలాంబరి, డిప్యూటీ వార్డెన్ జయమ్మ ఉపాధ్యాయులు ఉన్నారు.

చండూరు(గట్టుప్పల్) : తెలంగాణ ప్రభుత్వం వసతిగృహాల్లోని విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు పట్ల మండల కేంద్రంలోని ఎస్టీ వసతిగృహంలో తహసీల్దార్ రాములు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు కొత్త మెనూతో భోజనం వండించారు. కార్యక్రమంలో వార్డెన్ వీరాంజనేయులు, కార్యదర్శులు షఫీ, కారింగు శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి, ఉరుమడ్ల గ్రామాల్లోని ప్రభుత్వ హాస్టల్స్‌లో శనివారం డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఎంపీఓ సత్యనారాయణ, ఎంఈఓ సైదానాయక్, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండలంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో నూతన మెనూను శనివారం మండల ప్రత్యేక అధికారి బి.మన్యానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ ఎం.సైదులు, ఎంపీఓ పద్మ, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



చండూరు(గట్టుప్పల్) : ఎస్టీ వసతిగృహంలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న తహసీల్దార్



కట్టంగూర్ : ఆశ్రమ పాఠశాలలో నూతన డైట్ మెనూ ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు



తిప్పర్తి : బాలికల వసతిగృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి